



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 201 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం సోమవారం 1 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 201 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM MON 1 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## గండిపేట భూ కుంభకోణం.. బొల్లా బ్రహ్మనాయుడే కీలక వ్యక్తి: డీసీపీ శ్రీనివాస్



- గండిపేటలో రూ.1500 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు భారీ కుట్ర
- ఈ కుంభకోణంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాత్రపై ఆధారాలు
- నకిలీ జీవోల తయారీకి రూ.4 కోట్లు చెల్లించినట్లు డీసీపీ శ్రీనివాస్ వెల్లడి
- ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు
- మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పరారీలో ఉన్నారని, గాలింపు కొనసాగుతోందని ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్ శివారు గండిపేటలో వెలుగు చూసిన భారీ భూ కుంభకోణం కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. సుమారు రూ.1500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని నకిలీ పత్రాలతో కబ్జా చేసేందుకు జరిగిన ఈ కుట్రలో కీలక వ్యక్తి వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడేనని, అందుకు తమ వద్ద పక్కా ఆధారాలున్నాయని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను ఆయన వెల్లడించారు. డీసీపీ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ కుంభకోణంలో

- మిగతా 2లో



## రొయ్యలకు మేత వేసి, పొలంలో దుక్కి దున్ని...

### సొంతూరులో మంత్రి నిమ్మల...

- ఆదివారం సొంతూరు అగర్తిపాలెంలో పర్యటించిన మంత్రి నిమ్మల రామానాయుడు
- సైకిల్‌పై ప్రయాణించి, తన పొలంలో ట్రాక్టర్‌తో దుక్కి
- సొంత రొయ్యల చెరువులో మేత వేసి, రొయ్యల ఎదుగుదల పరిశీలన
- జలజీవన్ పైప్‌లైన్ పనుల విషయంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు
- ఈ వివరాలను మంత్రి తన సోషల్ మీడియా ఖాతాలో స్వయంగా పంచుకున్న వైనం

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం తన సెలవు దినాన్ని వినూత్నంగా గడిపారు. రాజకీయాలతో నిత్యం బిజీగా ఉండే ఆయన, కాస్త విరామం దొరకడంతో తన సొంతూరులో రైతుగా మారిపోయారు. వ్యవసాయ పనుల్లో పాల్గొని, క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించారు. ఆదివారం తెల్లవారుజామున పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నుంచి సైకిల్‌పై బయలుదేరిన రామానాయుడు, 7 కిలోమీటర్ల దూరంలో

- మిగతా 2లో

### జూన్ 2 నుంచి రష్యాలో నారా లోకేష్ పర్యటన...

# పెట్టుబడులే టార్గెట్

- రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో మంత్రి లోకేష్ రష్యా పర్యటన
- జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు రష్యాలో పర్యటించనున్న లోకేష్
- సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక ఫోరంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం
- పర్యటనలో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న మంత్రి



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ రష్యాలో పర్యటించనున్నారు. జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు ఆయన రష్యాలో పర్యటించి, పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి, వారిని ఏపీకి ఆహ్వానించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్' (ఎస్‌పీఐఈఎఫ్'26) సదస్సులో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారు. ఈ పర్యటనలో భాగంగా, లోకేష్ పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ముఖ్యంగా ఐటీ, విద్య, ఇతర కీలక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన చర్చలు జరపనున్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

### నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం..

## ఆమరణ దీక్ష చేస్తానంటూ ప్రభుత్వానికి షర్మిల హెచ్చరిక

- నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసంపై షర్మిల ఆగ్రహం
- ఇది చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపేనని ఆరోపణ
- పోలీసులు చూస్తూ ఉన్నా దాడిని ఆపలేదని విమర్శ
- విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్ష చేస్తానని హెచ్చరిక
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్




**పెన్ పవర్ డెస్క్:** నంద్యాల జిల్లాలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు.

- మిగతా 2లో

## విశాఖ రైల్వే జోన్ నేటి నుంచే... సీఎం చంద్రబాబు ఏమన్నారంటే!

- జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం
- ఇది చారిత్రాత్మక మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- దశాబ్దాల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మోదీకి, రైల్వే మంత్రికి ధన్యవాదాలు
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ జోన్ కీలకం కానుందని వెల్లడి

- మిగతా 2లో







## వియత్నాం చేతికి 'బ్రహ్మోస్' అస్త్రం.. డీల్ ఖరారు చేసిన భారత్

- వియత్నాంకు బ్రహ్మోస్ క్షిపణుల అమ్మకంపై భారత్ ఒప్పందం పూర్తి
- ఇండోనేషియాతోనూ ఇదే తరహా ఒప్పందం తుది దశలో ఉందని వెల్లడి
- సింగపూర్‌లో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ కీలక ప్రకటన
- దక్షిణ చైనా సముద్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఒప్పందాలకు ప్రాధాన్యం
- రక్షణ ఎగుమతులను భారీగా పెంచుకోవడంపై భారత్ దృష్టి

**పెన్ పవర్ డెస్క్:** రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి 'బ్రహ్మోస్'ను వియత్నాంకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇదే తరహా ఒప్పందం ఇండోనేషియాతో కూడా తుది దశలో ఉందని భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ వెల్లడించారు. సింగపూర్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక షాంగ్రీ-లా డైలాగ్ భద్రతా సదస్సులో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. "వియత్నాంతో బ్రహ్మోస్ ఒప్పందం ఇప్పటికే పూర్తయింది. బహుశా బహిరంగంగా ప్రకటించనప్పటికీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇండోనేషియాతో చర్చలు కూడా తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే ఒప్పందం ఖరారు కావచ్చు" అని రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు.

- మిగతా 2లో

## విశాఖ-విజయవాడ మధ్య బుల్లెట్ రైలు..

### ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ కీలక ప్రకటన



- విశాఖపట్నం-విజయవాడ మధ్య బుల్లెట్ రైలు వస్తుందన్న మాధవ్
- కేవలం గంటన్నరలోనే 350 కిలోమీటర్ల ప్రయాణం
- కేంద్ర మంత్రి చెప్పారని వెల్లడించిన ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్
- ప్రాజెక్టు సర్వే కోసం రైల్వే బోర్డుకు అధికారుల ప్రతిపాదన
- విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్

- మిగతా 2లో

## ఉగ్రవాదులకు సాయంగా భారత్‌లోకి అక్రమంగా టెలికామ్ సంకేతాలు

**పెన్ పవర్ డెస్క్:** ఉగ్రవాద పోషణలో పాక్ వంకర బుద్ధి మారడంలేదు. జమ్మూ కశ్మీర్‌లోని ఉగ్ర నెట్‌వర్క్‌ల కోసం అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ నిబంధనల ఉల్లంఘనలకు కూడా పాల్పడుతోంది. ఇందుకోసం సరిహద్దుల వెంట భారత్ వైపు అక్రమంగా

- మిగతా 2లో



### ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు...

## అధికారికంగా ప్రకటించాలి

- రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలన్న కవిత
- రైతు డిస్కం పేరుతో మిగతా డిస్కంలను ప్రైవేటీకరించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ
- ఈ ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరిక



**పెన్ పవర్ డెస్క్:** రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడటం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

- మిగతా 2లో

## ఇరాన్‌తో డీల్‌పై ట్రంప్ వెనకడుగు.. చర్చలంటూనే దాడి హెచ్చరికలు

- ఇరాన్‌తో ఒప్పందంపై ట్రంప్ అధ్యక్షతన భేటీ
- ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసిన సమావేశం
- అణ్వాయుధాన్ని వదులుకోవాలి, హర్మూజ్ జలసంధిని తెరవాలని యూఎస్ షరతులు
- ఒప్పందం విఫలమైతే దాడులకు సిద్ధమని ప్రకటించిన అమెరికా రక్షణ మంత్రి
- చర్చలపై నమ్మకం లేదని, క్షిపణులే తమ బలమని ఇరాన్ స్పష్టీకరణ

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# టెన్షన్ మళ్లీ

ఇరాన్ నౌకాశ్రయాలపై అమలు చేస్తున్న దిగ్బంధనాన్ని ఛేదించేందుకు ప్రయత్నించిన ఓ వాణిజ్య నౌకపై అమెరికా సైన్యం క్షిపణి ప్రయోగించింది. నౌక ఇంజిన్ గదిని లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ శనివారం వెల్లడించింది. గాంబియా జెండాతో ప్రయాణిస్తున్న 'లియాన్ స్టార్' కార్గో నౌక ఇరాన్ నౌకాశ్రయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. దీనిపై అమెరికా బలగాలు రాత్రి సమయంలో 20కి పైగా హెచ్చరికలు జారీ చేసినా నౌక స్పందించలేదని తెలిపాయి. ప్రస్తుతం ఆ నౌక ఒమన్ గల్ఫ్‌లో నిలిచిపోయిందని, ఇంకా దానిపై అమెరికా బలగాలు ఎక్కలేదని సైనిక చర్యలపై అవగాహన ఉన్న ఓ అమెరికా అధికారి చెప్పారు. అమెరికా దిగ్బంధనాన్ని ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన ఆరు నౌకలను ఇప్పటివరకు అడ్డుకున్నట్లు సైన్యం వెల్లడించింది. వాటిలో ఒకదానికి అనుమతి ఇచ్చారు. మరో 116 నౌకలను ఇతర మార్గాలకు మళ్లించినట్లు తెలిపింది.

**కాల్పుల విరమణ పొడిగింపుపై ఉత్కంఠ...**

ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ప్రారంభమైన మధ్యప్రాచ్య యుద్ధం తర్వాత ఇరాన్ హోర్ముజ్ జలసంధిని సమర్థంగా మూసివేసిందని పేర్కొంటూ అమెరికా ఏప్రిల్ 17న దిగ్బంధనం ప్రారంభించింది. ఏప్రిల్ 7 నుంచి సున్నితమైన కాల్పుల విరమణ కొనసాగుతోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు జరిపే సమయంలో ఈ కాల్పుల విరమణను మరో 60 రోజులు పొడిగించే ఒప్పందం కుదురుతుందా అనే అంశంపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది. ఇరాన్, ఒమన్‌ల మధ్య ఉన్న హోర్ముజ్ జలసంధిలో పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. భారీ స్థాయిలో చమురు, సహజవాయువు, ఎరువుల వంటి సరఫరాలు నిలిచిపోవడంతో వినియోగదారులు, ఆహార ఉత్పత్తిదారులపై ఒత్తిడి పెరుగుతోంది. దిగ్బంధనం ద్వారా ఇరాన్ ఎగుమతులను పరిమితం చేసి, నగదు ప్రవాహాన్ని తగ్గించాలన్నదే అమెరికా లక్ష్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే బలహీనపడిన ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై మరింత ఒత్తిడి తీసుకురావాలని చూస్తోంది.

**ఇంకా నిర్ణయం తీసుకోని ట్రంప్...**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం తన సలహాదారులతో సమావేశమయ్యారు. అయితే కాల్పుల విరమణ పొడిగింపు, జలసంధి పునఃప్రారంభంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని ఇరాన్ పేర్కొంది. ఇరాన్ అనుమతి తప్పనిసరి అని ప్రకటిస్తున్నప్పటికీ, వాణిజ్య నౌకల రాకపోకలు నిశ్శబ్దంగా కొనసాగుతున్నాయి. అయితే యుద్ధానికి ముందు ఉన్న స్థాయితో పోలిస్తే వాటి సంఖ్య గణనీయంగా తగ్గింది. "ఈ నిబంధనలను ఉల్లంఘించే ఏ చర్య అయినా వారి ప్రయాణ భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది" అని ఇరాన్ సంయుక్త సైనిక కమాండ్ శనివారం హెచ్చరించింది. తమ చర్యల్లో జోక్యం చేసుకునే సైనిక నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని తెలిపింది. ఇరాన్ జలసంధి గుండా వెళ్లే నౌకల నుంచి గరిష్ఠంగా 20 లక్షల డాలర్ల వరకు రుసుము వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇది శాంతియుత సముద్ర రాకపోకల స్వేచ్ఛ అనే అంతర్జాతీయ సముద్ర వాణిజ్య సూత్రానికి విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు.

**అంతర్జాతీయ సముద్ర వాణిజ్యానికి...**

షేక్ సౌద్ బిన్ అబ్దుల్రహ్మాన్ బిన్ హసన్ బిన్ అలీ అల్ థానీ మాట్లాడుతూ, సాధారణ పరిస్థితుల్లో రాకపోకలపై రుసుములు విధించడాన్ని తమ దేశం వ్యతిరేకిస్తుందని చెప్పారు. అయితే మైన్ల తొలగింపు వంటి తాత్కాలిక అవసరాల కోసం పరిమిత కాలం రుసుములు వసూలు చేయడం చర్చించదగిన అంశమని వ్యాఖ్యానించారు. అలాంటి చర్యలు హోర్ముజ్ జలసంధిలో సాధారణ పరిస్థితులు పునరుద్ధరించడానికి తోడ్పడవచ్చని అన్నారు. అమెరికా అధికారులు ఇప్పటికే తెలిపిన వివరాల ప్రకారం, హోర్ముజ్ జలసంధిలో ఇప్పటివరకు ఎలాంటి మైన్లను గుర్తించలేదని, వాటిని నిర్వీర్యం చేసిన దాఖలాలు కూడా లేవని వెల్లడించారు.

# గండిపేట భూ కుంభకోణం.. బొల్లా బ్రహ్మనాయుడే కీలక వ్యక్తి: డీసీపీ శ్రీనివాస్

- మొదటి పేజి తరువాయి

బొల్లా బ్రహ్మనాయుడి పాత్ర అత్యంత కీలకంగా ఉంది. గండిపేటలోని వివాదాస్పద భూమిని క్రమబద్ధీకరించినట్లుగా నకిలీ ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) సృష్టించేందుకు, ప్రధాన నిందితుడైన రాధాకృష్ణకు బ్రహ్మనాయుడు రూ.4 కోట్లు చెల్లించినట్లు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. ఈ లావాదేవీలన్నీ నగదు రూపంలోనే జరిగాయని, ఈ సొమ్ము ఎక్కడికి వెళ్లిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కుట్రలో భాగంగా నిందితులు అత్యంత పకడ్బందీగా నకిలీ పత్రాలు సృష్టించారని, కలెక్టర్, సీసీఎల్ఏ కార్యాలయాల నుంచి అనుమతులు వచ్చినట్లు నకిలీ దస్త్రాలు, ఐఏఎస్ అధికారుల ఫోర్జరీ సంతకాలతో ఉత్తర్వులు తయారు చేశారని వివరించారు.

గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసినట్లు డీసీపీ తెలిపారు. వాట్సాప్ గ్రూపులలో నకిలీ జీవోలు సర్క్యులేట్ కావడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌లతో పాటు ప్రధాన నిందితుడు రాధాకృష్ణ, అతని డ్రైవర్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు డీసీపీ వెల్లడించారు. ఇప్పటికే 9 కేసులలో నిందితుడిగా ఉన్న రాధాకృష్ణ నుంచి కందుకూరు, అంబర్‌పేట ప్రాంతాలకు చెందిన పలు భూముల పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుల నుంచి నకిలీ జీవో కాపీలు, 13 నకిలీ స్టాంపులు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, చెక్‌బుక్కులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గండిపేటలోని సర్వే నంబర్ 18లో ఉన్న సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ఈ కుట్ర పన్నారు. దీని విలువ మార్కెట్ అంచనాల ప్రకారం రూ.1000 నుంచి రూ.1500 కోట్ల వరకు ఉంటుంది. ఇప్పటికే ఈ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుల పిటిషన్‌ను 2025లోనే హైకోర్టు కొట్టివేసినప్పటికీ, ఇంత విలువైన భూమిపై ఒప్పందాలు చేసుకోవడం అనుమానాలకు తావిస్తోందని డీసీపీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసులో బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్‌తో పాటు మరికొందరు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని డీసీపీ శ్రీనివాస్ వివరించారు. నగదు రూపంలో జరిగిన కోట్ల రూపాయల లావాదేవీలపైనా దృష్టి సారించి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం.. ఆమరణ దీక్ష చేస్తానంటూ ప్రభుత్వానికి షర్మిల హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతానని కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె హెచ్చరించారు. ఈ ఘటనను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నంద్యాలలోని శ్రీనివాస సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహంపై ఓ వ్యక్తి దాడి చేసి ధ్వంసం చేశాడని షర్మిల తెలిపారు. పట్టపగలు ఈ ఘటన జరుగుతుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకపోవడం హేయమైన చర్య అని ఆమె విమర్శించారు. దాడి చేసిన వ్యక్తికి మానసిక స్థితి బాగోలేదని చెప్పి పోలీసులు చేతులు దులుపుకోవడం సరికాదని అన్నారు. ఇది చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపు ఉందని షర్మిల ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి ఘటనలను చూస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ విగ్రహాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుడితో పాటు, అతని వెనుక ఉన్న శక్తులెవరో తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

పాత విగ్రహం స్థానంలో వెంటనే కొత్తది ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో నంద్యాలలో అదే సెంటర్‌లో తాను ఆమరణ దీక్షకు దిగుతానని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

## రొయ్యలకు మేత వేసి, పొలంలో దుక్కి దున్ని...

- మొదటి పేజి తరువాయి

ఉన్న తన సొంతూరు అగర్తిపాలెం చేరుకున్నారు. అక్కడ తన రొయ్యల చెరువులో మేత వేసి, రొయ్యల ఎదుగుదలను పరిశీలించారు. అనంతరం వరి పొలంలోకి దిగి, ట్రాక్టర్‌తో స్వయంగా దుక్కి దున్నారు. కూలీలతో మాట్లాడారు. ఆ తర్వాత, గ్రామస్థులతో కలిసి శ్రమదానంతో అభివృద్ధి చేస్తున్న హిందూ శ్మశానవాటిక పనుల పురోగతిని సమీక్షించారు.

తిరిగి పాలకొల్లుకు సైకిల్‌పై పయనం అవుతుండగా, రోడ్డు పక్కన వేస్తున్న జలజీవన్ మిషన్ పైపులైన్‌ను గమనించారు. భవిష్యత్తులో మరమ్మతుల కోసం కొత్తగా మంజూరైన సిమెంట్ రోడ్డును తవ్వాల్సిన అవసరం రాకుండా, పైప్‌లైన్‌ను పక్కగా వేయాలని ఆర్అండ్‌బీ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.ంఈ పర్యటన వివరాలను ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "సెలవు రోజున కొద్దిపాటి సమయం దొరకడంతో సొంత వ్యవసాయ పనుల్లో పాల్గొనడం ఎంతో సంతృప్తి, ఆనందం కలిగించింది" అని ఆయన పేర్కొన్నారు.

# విశాఖ-విజయవాడ మధ్య బుల్లెట్ రైలు..

ఆంధ్రప్రదేశ్‌లో రవాణా రంగానికి సంబంధించి ఒక శుభవార్త వెలువడింది. విశాఖపట్నం-విజయవాడ నగరాల మధ్య బుల్లెట్ రైలు (హైస్పీడ్ రైల్) ప్రాజెక్టును తీసుకురానున్నట్లు ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ వెల్లడించారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్వయంగా తనకు ఈ విషయాన్ని తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే, ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. మరోవైపు, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ (రాశీబ్ప్ర జశ్భుర్ ఘుఅశ్రీఘ్యు్గశీఅవ) రేపటి నుంచి (జూన్ 1) విశాఖపట్నం కేంద్రంగా అధికారిక కార్యకలాపాలు ప్రారంభించనుందని మాధవ్ స్పష్టం చేశారు. ఈ జోన్ సాధన కోసం బీజేపీ సుమారు 30 ఏళ్లుగా పోరాటం చేసిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం విశాఖ-విజయవాడ మధ్య రైలు ప్రయాణానికి 5 నుంచి 6 గంటల సమయం పడుతోంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే, ఈ 350 కిలోమీటర్ల దూరాన్ని కేవలం గంటన్నరలోనే పూర్తి చేయవచ్చని అంచనా. ఈ రైలును తొలుత గంటకు 320 కిలోమీటర్ల వేగంతో నడపాలని, భవిష్యత్తులో వేగాన్ని మరింత పెంచాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ కారిడార్ విజయవాడ నుంచి ఏలూరు, రాజమండ్రి, కాకినాడ మీదుగా విశాఖపట్నం చేరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన 'ఫైనల్ లొకేషన్ సర్వే' అనుమతుల కోసం క్షేత్రస్థాయి అధికారులు రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. దేశవ్యాప్తంగా ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లలో ఏపీ మీదుగా ఇప్పటికే మూడు వెళుతుండగా, ఇది రాష్ట్రానికి అదనపు ప్రయోజనం చేకూర్చనుంది. దీంతో పాటు విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్ కారిడార్ ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది. ఈ కొత్త ప్రాజెక్టులు ఉత్తరాంధ్రతో పాటు మొత్తం రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తాయని భావిస్తున్నారు.

## విశాఖ రైల్వే జోన్ నేటి నుంచే... సీఎం చంద్రబాబు ఏమన్నారంటే!

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ రేపు (జూన్ 1న) అధికారికంగా ప్రారంభం కానుండటంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక మైలురాయి అని, దశాబ్దాల కల నెరవేరుతోందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన రైల్వే జోన్‌తో ఉత్తరాంధ్ర రవాణా ముఖచిత్రం సమూలంగా మారిపోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. దీనివల్ల కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడటంతో పాటు పారిశ్రామిక వృద్ధికి కూడా బాటలు పడతాయని తెలిపారు. రాష్ట్రాన్ని ఒక లాజిస్టిక్స్ హబ్‌గా మార్చే ప్రభుత్వ లక్ష్యానికి ఈ పరిణామం ఎంతో దోహదపడుతుందని వివరించారు.

ఏపీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చంద్రబాబు తన ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త రైల్వే జోన్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాదులకు సాయంగా భారత్‌లోకి అక్రమంగా టెలికామ్ సంకేతాలు

- మొదటి పేజి తరువాయి

సెల్యూలర్ సంకేతాలను పంపిస్తోంది. ఇది ఉగ్రవాదుల రహస్య కమ్యూనికేషన్లకూ ఊపిరిగా ఉపయోగపడుతోందని అధికారులు వెల్లడించారు.

ఇటీవల పాకిస్థాన్ చర్యలు అధికారుల అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ పీర్ పంజాల్ పర్వతశ్రేణుల్లో చొరబాట్లు పెరుగుతున్నాయి. దీనికి తోడు నియంత్రణ రేఖకు అటువైపు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఏర్పాటు చేసిన సెల్ టవర్ల సంకేతాలు కరుడు గట్టిన ఉగ్రవాదులున్న జైళ్లకు చేరుతున్నాయి. కశ్మీర్‌లోని పర్వతశ్రేణులు సహజంగా చాలా వరకు సంకేతాలను అడ్డుకొంటున్నా.. మైదాన ప్రాంతం ఉన్న జమ్మూలో మాత్రం ఈ సంకేతాలు భారత్‌లోకి చొరబడి ఉగ్రనెట్‌వర్క్‌లకు చేరుతున్నాయి. ముఖ్యంగా కతువా, రాజౌరీ, పూంచ్ జిల్లాలు, జమ్మూలోని కోట్ బల్వాల్ జైలు వంటి ప్రదేశాల వద్ద పాక్ టెలికామ్ సిగ్నల్స్‌ను మన దళాలు గుర్తించాయి. కొన్ని జైళ్లలో ఇప్పటికే జామర్లను ఏర్పాటు చేసినా వీటిని అడ్డుకోవడంలో విఫలం అవుతున్నాయి. అక్రమంగా కారాగారాల్లోకి చేరిన ఫోన్లను ఖైదీలు వినియోగిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 14 జైళ్లు, రెండు కరెక్షన్ హోమ్‌లు ఉన్నాయి.

పాకిస్థాన్ టవర్లు చైనాకు చెందిన సీడీఎంఏ టెక్నాలజీని వినియోగిస్తున్నాయి. వీటిల్లో అత్యున్నత స్థాయి ఎన్‌క్రిప్షన్ సాధ్యమవుతుంది. ఇది ఉగ్రవాదులు వాడే వైఎస్ఎంఎస్‌కు ఉపయోగపడుతుంది. సీడీఎంఏ పలు సిగ్నల్స్‌ను ఏకకాలంలో అనుమతిస్తుంది. దీంతో భద్రతా ఏజెన్సీల ఎలక్ట్రానిక్ మానిటరింగ్ సమస్యాత్మకంగా మారుతుంది. దీంతో ఉగ్రవాదులు వైఎస్ఎంఎస్ టెక్నాలజీని విరివిగా వాడుతున్నారు. దీంతో పాక్ పంపే సిగ్నల్స్‌తో పీవోకేలోని హ్యాండ్లర్లు, చొరబాటుదారులు, వారికి ఆశ్రయం ఇచ్చే వారితో నిరంతరం టచ్‌లో ఉంటున్నారు. ఈ అక్రమ విధానాలతో పాకిస్థాన్ ఐరాస అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ రాజ్యాంగంలోని 45 ఆర్టికల్‌ను ఉల్లంఘిస్తోందని అధికారులు వెల్లడించారు. ఈ ఆర్టికల్ ప్రకారం ఒప్పందంపై సంతకాలు చేసిన మొత్తం 193 దేశాలు తమ భూభాగం నుంచి అధిక, రోగ్, తప్పుడు, తప్పుదోవ పట్టించే సంకేతాలు పక్కదేశాల్లోకి వెళ్లకుండా సహకరించుకోవాలి.

# ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు... అధికారికంగా ప్రకటించాలి

- మొదటి పేజి తరువాయి

ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయానికి మీటర్లు బిగించేది లేదని కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలతో ముందుకెళుతున్నాయని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కవిత ఆరోపించారు. ఈ పేరుతో మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కుట్రను అడ్డుకోవడానికి అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరించారు. అదేవిధంగా, కేంద్రం తీసుకొచ్చిన కొత్త సోలార్ జీవో కేవలం బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుందని ఆమె విమర్శించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును దసరా నాటికి ప్రతిపాదించకపోతే, తాను పాదయాత్ర చేపడతానని కవిత హెచ్చరించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటనపై కవిత తీవ్రంగా స్పందించారు. ఇది చాలా దారుణమని, దీనికి ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులే బాధ్యత వహించాలన్నారు. ఆ చిన్నారి పేరిట ప్రభుత్వం రూ.25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఇరాన్‌తో డీల్‌పై ట్రంప్ వెనకడుగు.. చర్చలంటూనే దాడి హెచ్చరికలు

ఇరాన్‌తో అణు ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీ నుంచి ట్రంప్ ఏ నిర్ణయం ప్రకటించకుండానే వెళ్ళిపోయారని అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) పేర్కొంది. దీంతో ఇరు దేశాల మధ్య కుదిరిందని భావించిన తాత్కాలిక ఒప్పందం భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ సమావేశానికి ముందు ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, ఇరాన్‌తో ఒప్పందం జరగాలంటే కొన్ని కఠిన షరతులు విధించారు. సంఘర్షణల కారణంగా మూతపడిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని, ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు చేయబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను తమకు అప్పగించాలన్నది కూడా తమ ప్రధాన షరతుల్లో ఒకటని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, అమెరికా పెడుతున్న ఈ షరతులను ఇరాన్ మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. ఒకవైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగానే, అమెరికా తన కఠిన వైఖరిని ప్రదర్శించింది. ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అమెరికా యుద్ధ కార్యదర్శి పీట్ హెగ్సెత్ హెచ్చరించారు. సింగపూర్‌లో జరిగిన షాంగ్రీ-లా డైలాగ్‌లో ఆయన మాట్లాడుతూ.. "అవసరమైతే దాడులను పునఃప్రారంభించే సామర్థ్యం మాకుంది. మా ఆయుధ నిల్వలు అందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడు ట్రంప్ ఒక మంచి ఒప్పందం కోరుకుంటున్నారని, కానీ ఇరాన్ అణు ఆశయాలను అరికట్టేలా అది ఉండాలని స్పష్టం చేశారు. మరోవైపు అమెరికా దౌత్యపరమైన హామీలపై తమకు నమ్మకం లేదని ఇరాన్ తెలిపింది. గతంలో చర్చలు జరుగుతున్నప్పుడే తమపై రెండుసార్లు దాడులు జరిగాయని గుర్తుచేసింది. ఇరాన్ రాయభారి మహమ్మద్ బఘేర్ ఖలీబాఫ్ మాట్లాడుతూ.. "మాకు హామీలు లేదా మాటలపై నమ్మకం లేదు, కేవలం చర్యలనే విశ్వసిస్తాం. చర్చల ద్వారా కాదు, క్షిపణుల ద్వారానే మాకు రాయితీలు లభిస్తాయి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ మాజీ కమాండర్ మొహసెన్ రెజాయీ కూడా ట్రంప్ ఉద్దేశాలను అనుమానించారు. దౌత్యానికి ట్రంప్ మూడోసారి ద్రోహం చేస్తున్నారని, చర్చల పేరుతో ఇతర లక్ష్యాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ పరిణామాలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి.

## వియత్నాం చేతికి 'బ్రహ్మోస్' అస్త్రం.. డీల్ ఖరారు చేసిన భారత్

- మొదటి పేజి తరువాయి

నివేదికల ప్రకారం వియత్నాంతో కుదిరిన ఒప్పందం విలువ సుమారు రూ. 5,800 కోట్లు. ఇందులో భాగంగా తీరప్రాంత రక్షణ క్షిపణి వ్యవస్థలు, తొలి విడత క్షిపణులు, శిక్షణ, ఇతర సాంకేతిక సహకారం అందించనున్నారు. భవిష్యత్తులో వియత్నాం గగనతలం నుంచి ప్రయోగించే బ్రహ్మోస్ క్షిపణులను కూడా కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ సుమారు 375 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందంతో బ్రహ్మోస్‌ను కొనుగోలు చేసిన తొలి విదేశీ దేశంగా నిలిచింది. ఇప్పుడు వియత్నాం, త్వరలో ఇండోనేషియా కూడా ఈ జాబితాలో చేరనున్నాయి.

దక్షిణ చైనా సముద్రంలో చైనాతో తీవ్రమైన ప్రాదేశిక వివాదాలు ఎదుర్కొంటున్న వియత్నాం, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు తమ రక్షణ సామర్థ్యాన్ని పెంచుకుంటున్న తరుణంలో ఈ ఒప్పందాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ధ్వని కన్నా మూడు రెట్ల వేగంతో (మాక్ 3) ప్రయాణించే బ్రహ్మోస్ క్షిపణిని భూమి, గాలి, సముద్రం నుంచి ప్రయోగించవచ్చు. దీని వేగం, కచ్చితత్వం కారణంగా శత్రువుల యుద్ధ నౌకలను, కీలక సైనిక స్థావరాలను వేగంగా ఛేదించగలదు.

2020 గల్వాన్ ఘర్షణల తర్వాత చైనాతో సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో తన వ్యూహాత్మక ప్రభావాన్ని పెంచుకోవాలని భారత్ భావిస్తోంది. రక్షణ ఎగుమతులను 2030 నాటికి రూ. 50,000 కోట్లకు చేర్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మలేషియా, థాయ్‌లాండ్ వంటి ఇతర ఆగ్నేయాసియా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

# నేడు (జూన్ 1న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

* ఎండల తీవ్రత దృష్ట్యా మంచానికే పరిమితమైన వారు, నడవలేని వారు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పీజీఆర్ఎస్‌కు తీసుకురావద్దు
* ప్రజలు తగిన జాగ్రత్తలతో హాజరుకావాలి
* జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**పెన్ పవర్, భీమవరం, మే 31:** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జూన్ 1న జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.
రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అవసరమైన ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అర్జీల స్వీకరణ, పరిశీలన, పరిష్కార ప్రక్రియలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను మీకోసం పోర్టల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర వివరాల కోసం 1100 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు.
వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పీజీఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు.
పీజీఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను కూడా ప్రజలు వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఆర్.సి.యం చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 31;** కూటమి ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రతి మతానికి సంబంధించిన ప్రార్థన మందిరాలు అభివృద్ధికి కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్ సి ఎం చర్చని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో చర్చిలు, దేవాలయాలు, మసీదులు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. చర్చి అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారంగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు ,పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నేడు యధావిధిగా జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సిద్ధం
జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మే 31 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), గ్రీవెన్స్ డే, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జూన్ 1వ తేదీ సోమవారం యథావిధిగా నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, గ్రీవెన్స్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతారని తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లతో పాటు మండల స్థాయిల నుంచి వచ్చే వినతులను కూడా పరిశీలించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్‌లో అన్ని మండలాల తహశీల్దార్లు, ప్రత్యేక ఉప కలెక్టర్లు హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు తమ ఫిర్యాదులను 'మీ కోసం' పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, ఫిర్యాదుల స్థితిగతులు తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వాట్సాప్ పాలన సేవల ద్వారా 9552300009 నంబర్‌కు ఫిర్యాదులు పంపవచ్చని తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు మండల స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు.

# అసంపూర్తి అంగన్‌వాడీ భవనాల పూర్తి కోసం రూ.8 లక్షలు మంజూరు

**పనులు వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మే 31:** పోలవరం జిల్లాలో అసంపూర్తిగా ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్ర భవనాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ.8 లక్షల నిధులను మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు చిన్నారి గండి, ఎర్రమిట్ట అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి వచ్చిన అంశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఒక్కో కేంద్రం నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.4 లక్షల చొప్పున మొత్తం రూ.8 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2015-16 సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఈ రెండు భవనాల నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం చిన్నారి గండి అంగన్‌వాడీ భవనం లింటెల్ స్థాయిలో, ఎర్రమిట్ట అంగన్‌వాడీ భవనం స్లాబ్ స్థాయిలో ఉన్నట్లు అధికారుల నివేదికలో వెల్లడైందన్నారు. ఈ నిర్మాణాలను పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను ఐటీడీఏ రంపచోడవరం కార్యనిర్వాహక సంస్థ ఖాతాకు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమ అవసరమైన సమన్వయ చర్యలు చేపట్టి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని సూచించిన కలెక్టర్, మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



# ఊరురా బెల్ట్ షాపులు..

**గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం...**
**బెల్ట్ షాపులు నిర్మూలించాలని అధికారులకు ప్రజల వేడుకోలు..**

**సీతానగరం, పెన్ పవర్ మే31:** గ్రామాల్లో మద్యం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై రాత్రి పది దాటిన తర్వాత కూడా ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు రోజురోజుకు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, ఊరికి ఒక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు.
చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు. వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్ట్ షాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు.. మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. కొన్ని సమయాల్లో సీతానగరం మండలంలోని అడపాదడపా దాడులు చేసే ఎక్సైజ్ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు బెల్ట్ షాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తెలివైనవాడు'లాలా లజపతిరాయ్'

**ఏలూరు మే 31పెన్ పవర్:** పెదపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం రిసోర్స్ పర్సన్ గుంటూరు శ్రీనివాసరావు లాలా లజపతిరాయ్ జీవితంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాల గురించి పాల్గొనిన విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేస్తూ, ఈయన భారత్ కు చెందిన రచయిత, రాజకీయ నాయకుడు. పంజాబ్ రాష్ట్రం మెఘా జిల్లా దూడికే గ్రామంలో జనవరి 28,1865న జన్మించాడు. భారత స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దీరులలో ఒకడుగా చిరస్థాయిగా నిలిచిపోయి, నవంబరు 17,1928 న తుది శ్వాస విడిచారు. ఆయనకు భారతీయులు పంజాబ్ కేసరి అనే బిరుదును ఇచ్చారు.
పంజాబ్ నేషనల్ బ్యాంక్,లక్ష్మీ ఇన్సూరెన్స్ కంపెనీ ల స్థాపకుడు. 1928లో భారత దేశ పర్యటనకు వచ్చిన సైమన్ విచారణ సంఘం(సైమాన్ కమిషన్) ను వ్యతిరేకిస్తూ లాలా లజపతి రాయ్ చేసిన ఆందోళన బ్రిటిష్ ఇండియా చరిత్రలో చాలా ప్రముఖమైనది. 1920-30 దశాబ్దములో జాతీయ కాంగ్రెస్ వారి మెత్తదనపు, మితవాద సిద్ధాంతమును విడనాడిన తీవ్ర జాతీయ వాదులలో లాలా లజపతిరాయ్ ప్రముఖుడు. 1924 ట్రిబ్యున్ పత్రిక లో అనేక వ్యాసాలు ప్రచురించాడు. తద్వారా కాంగ్రెస్ వారు తమ తరఫున హిందూ మహాసభకు ప్రతినిధిగా నియమించాలని ప్రతిపాదించాడు,అని తెలియజేశారు. అనంతరం నారం శెట్టి ఉమామహేశ్వరరావు రచించిన తెలివైనవాడు పుస్తకం నుండి చదువు బాధ్యత- అనవసర ఆందోళన అనే కథలను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం, పుస్తక పఠనం చేయించడం జరిగినది. తరువాత విద్యార్థిని, విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ క్యారమ్స్-చెస్ ఆటలపై అవగాహన కల్పించి,నేర్పించి, ఆడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు,13 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పాల్గొనిన విద్యార్థినీ, విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగింది.



# పారిశుధ్యం అధ్వానం..పర్యవేక్షణ అస్తవ్యస్తం



దోమల బెడదతో సతమతం



**ఏలూరు మే 31 పెన్‌పవర్ :** ద్వారకా తిరుమల మండలంలోని తిరుమలం పాలెం గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.విధిగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాల్సిన అధికారులు అలసత్వం వహింస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.పారిశుధ్య నిర్వహణ క్షేత్ర స్దాయిలో అధికారుల పర్యవేక్షణ చేపట్టకపోవడంతో మండలంలో శివారు గ్రామమైన తిరుమలం పాలెంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి

**ఎక్కడెక్కడంటే**

గ్రామంలోని తూర్పువీధి,ఎస్సీకాలనీతో పాటు పటు వీధులలో డ్రైనేజీలలో డ్రైనేజీలు సరిగా లేవు.నిర్మించినవి పూడుకుపోయాయి.పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక మురుగు నిలుస్తోంది.దీంతో సాయంత్ర అయితే దోమలు వీర విహారం చేస్తున్నాయి.పారిశుధ్య కార్మికులు కాలువల్లోని మురుగును పైపైన తీసి డ్రెయిన్ గట్టమీద వేస్తున్నారు.దీంతో కాలువ గట్టపై డ్రైన్‌లో తీసిన మురుగు గుట్టలు పేరుకుపోయాయి.పారిశుధ్య కార్మికులు వీటిని నెలల తరబడి తొలగించడంలేదు.కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్ధాలు పేరుకుపోయి మురుగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడి మురుగు ముందుకు కదలక దుర్వాసన వెలువడి దోమలు వృద్ధి చెందుతున్నాయి.సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది.ప్రజలు దోమల బెడదతో మరింత కష్టాలు ఎదుర్కోంటున్నారు.మురుగు పోవడానికి కాలువలు ఉన్నా పూడుకు పోవడంతో అధ్వానంగా ఉన్నాయి.దీంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.కొన్ని చోట్ల మురుగు నీరు రోడ్డు పైకి వస్తుండటంతో ప్రజలకు అవస్థలు తప్పడంలేదు.

# మత్తేవారి గూడెంలో మురుగు పేరుకుంటోంది..కదలనంటోంది..!





**ఏలూరు మే 31 పెన్ పవర్ :** ప్రభుత్వం ' స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర ' పేరిట ప్రతి నెల మూడో శనివారం పట్టణ ,గ్రామాల్లో స్వచ్ఛత పనులు చేపడుతున్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా క్షేత్ర స్దాయిలో అధికారుల నిర్లక్షయం కారణంగా ఆచరణలో విఫలమవుతోంది.అధికారులు మొక్కుబడిగా కార్యక్రమం నిర్వహిస్తుండటంతో పట్టణం ,గ్రామాల్లో పారిశుధ్యం పడకేస్తోంది.దీంతో గ్రామాల్లో ఎక్కడి కక్కడ మురుగు పేరుకోంటోంది.ద్వారకా తిరుమల మండలం ఎం.నాగులాపల్లి పంచాయితీ పరిషధిలోని మత్తేవారి గూడెంలో జనావాసాల చెంతనే మురుగు పారుతోంది.పారిశుధ్య కార్మికుల నిర్లక్ష్యానికి కాలనీ వాసులు అవస్దలు పడుతున్నారు.కొందరు ఉన్నతాధికారుల మెప్పుకోసం మురుగు ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లించి మమ అనిపిస్తున్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారు గ్రామాలను సందర్శించక పోవడంతో పర్యవేక్షణ కొరవడింది.దీంతో పల్లెల్లో దోమలు విజృంబించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.15వ ఆర్దిక సంఘం నిధులను ప్రభుత్వం విడుదల చేసినా అవి ఎక్కడా ఖర్చు చేశారో తెలియని పరిస్దితి

**అస్తవ్యస్తంగా పనులు**

ద్వారకా తిరుమల మండలంలోని ఇరిగేషస్ కాలువ ఊరిలోని ప్రధాన వీధుల్లోంచి వెళుతోంది.కాలువలను శు భ్రం చేయక పోవడంతో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయాయి.కాలువల సమీపంలోని ట్యాంకు ద్వారానే గ్రామానికి తాగునీరు సరఫరా అవుతుంది.కాలువల్లో మురుగు పేరుకు పోవడంతో దుర్వాసన వెదజతోందని స్దానికులు వాపోతున్నారు.మండలంలోని ఐ.ఎస్.జగన్నాధపురం,ఐ.ఎస్ రాఘవాపురం,జాజుల కుంట,మారంపల్లి,రామన్నగూడెం,సత్తాల,వేంపాడు,వెంకటకృష్ణాపురం,కొత్తపల్లి గ్రామల్లో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. పేరుకే ఎం.నాగులాపల్లి మేజర్ పంచాయితీ రద్దీగా ఉండే ప్రదేశాల్లో మురుగు పారుతున్నా కాలువలు శుభ్రం చేయడం లేదు.కాలువలు శుబ్రం చేసినా పూడికను తొలగించడం లేదు.మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది.

# జూన్ 1న జిల్లాలో 2.21 లక్షల మందికి రూ.96.77 కోట్ల సామాజిక పింఛన్ల పంపిణీ

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**పెన్ పవర్, భీమవరం: మే 31**

పశ్చిమ గోదావరి జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా జూన్ 1వ తేదీన విస్తృత స్థాయిలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కింద జిల్లావ్యాప్తంగా 25 రకాల పింఛన్లకు సంబంధించిన మొత్తం 2,21,359 మంది లబ్ధిదారులకు రూ.96,77,38,500 విలువైన పింఛన్లు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆమె వెల్లడించారు.

ప్రతి నెల మాదిరిగానే ఈసారి కూడా పింఛన్లను లబ్ధిదారులకు సకాలంలో అందించేందుకు స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జూన్ 1వ తేదీ ఉదయం నుంచే సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నేరుగా పింఛన్లు అందజేయాలని స్పష్టం చేశారు.

జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, సమర్థత పాటించాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గౌరవప్రదంగా సేవలు అందించాలని సూచించారు.

పింఛన్ల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, మర్యాదపూర్వకంగా పింఛన్లు అందజేయాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. పంపిణీ సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పింఛన్ సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

నియోజకవర్గాల వారీగా పింఛన్ల పంపిణీ

ఆచంట నియోజకవర్గం -- 28,230 మంది లబ్ధిదారులకు రూ.12,31,59,500

భీమవరం నియోజకవర్గం -- 30,075 మందికి రూ.13,18,72,500

నరసాపురం నియోజకవర్గం -- 26,600 మందికి రూ.11,50,59,000

పాలకొల్లు నియోజకవర్గం -- 28,584 మందికి రూ.12,47,94,500

తాడేపల్లిగూడెం నియోజకవర్గం -- 30,378 మందికి రూ.13,41,32,500

తణుకు నియోజకవర్గం -- 34,867 మందికి రూ.15,25,43,000

ఉండి నియోజకవర్గం -- 34,227 మందికి రూ.14,86,19,500

గణపవరం మండలం -- 8,398 మందికి రూ.3,75,58,000

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.

# అంకంపాలెం లో అపరిశుభ్రత





**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మే 31;** పి అంకంపాలెం గ్రామం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. మురుగునీరు నిల్వ ఉండి ఈగలు, దోమలు చేరి దుర్వాసన వస్తోంది. గ్రామంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, మురుగునీరు దర్శనమిస్తోంది. జాతీయ రహదారి అయిన 365 బి బి ఈ గ్రామం గుండా వెళుతుంది. అరహదారి అనుకొని మురుగునీరు నిల్వ ఉండి చెరువు ను తలపిస్తోంది. గ్రామంలోకి వెళ్లాలంటే మురుగునీటిలోనుండే వెళ్లాల్సిందే. ఆ మురిగి నీటిలో నుండి చిన్న పిల్లలు, పెద్దలు వెళ్లడం వలన వ్యాధులు బారిన పడే అవకాశం ఉంది. వేసవికాలంలోనే ఇలా మురుగనీరు నిల్వ ఉంటే వర్షాకాలంలో పరిస్థితి ఏంటి అని గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారు. ఇకనైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంకంపాలెం గ్రామంలోకి ప్రవేశించగానే కొన్ని సంవత్సరాల నుండి కోళ్ల ఫారం నుండి దుర్వాసన వస్తూ ఉంటుంది. అయినా గాని పట్టించుకునే నాథుడు లేదని అంకంపాలెం, నిర్వాసిత గ్రామమైన చీడూరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గ్రామాల పరిశుభ్రతకు ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టిన గాని ఫలితం ఉండడం లేదని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మురుగునీరు కనబడలేదా ?

తిరుమలంపాలెం గ్రామంలో నెల రోజులుగా సమస్య





**ఏలూరు మే 31 పెన్‌పవర్ :** ద్వారకాతిరుమల మండలం తిరుమలం పాలెం అధికారుల నిర్లక్ష్యం గ్రామప్రజల పాలిట శాపంగా మారింది.గ్రామంలోని ప్రధాన రహదారిపైన, తూర్పువీధి,ఎస్సీ కాలనీలలో మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. గ్రామంలోని కాలువల్లో మురుగు పేరుకు పోయి దుర్వాసన వెలువడుతోందని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రతి మూడు నెలలకోమారు డివిజనల్ పంచాయితీ అధికారి,ప్రతి ఆరు నెలలకోసారి జిల్లా పంచాయితీ అధికారి,మండల పర్యవేక్షణాధికారి గ్రామాలలో పర్యటించి పారిశుధ్యం,తాగునీరు,పంచాయితీ కార్యాలయం ఉద్యోగుల పనితీరును పర్యవేక్షించాల్సి ఉన్నా అధికారుల పర్యటనలు లేక గ్రామంలో పారిశుధ్య సమస్యలు తాండవం చేస్తున్నాయని గ్రామస్తుల నుండి విమర్శలు వ్యక్తమౌతున్నాయి.గ్రామంలోని తూర్పు వీధి,ఎస్సీ కాలువల పరిస్దితి అధ్వానంగా మారింది.కాలనీల్లో కాలువలన్నీ మురుగు నీటితో కనిపిస్తున్నాయి.తద్వారా దుర్వాసన వస్తోంది.మురుగు సమస్య కారణంగా ఇళ్లలో ఉండలేక పోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను పలు మార్లు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని స్దానికులు పేర్కోన్నారు.పంచాయితీ కార్యాలయానికి కూతవేటు దూరంలో దాదాపు నెలరోజులుగా అధికారుల కంటపడక పోవడమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నిధుల లేమి సాకుతో వర్షాకాలంలో మురుగునీటిని రోడ్లపై వదిలివేయడంతో ఇళ్ల నుండి రోడ్లపైకి వచ్చే గ్రామ ప్రజల కాళ్లకు ఇన్‌ఫెక్షన్లు సోకుతున్నాయని తెలిపారు

# యువత భవిష్యత్తుపై వైసీపీ ఆరోపణలు అవాస్తవం: టీఎన్ఎస్ఎఫ్

- మెగా డీఎస్సీ, ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోంది: ముచ్చకర్ల శివ



**గంగవరం, పెన్ పవర్ మే 31:** యువత భవిష్యత్తుపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని టీఎన్ఎస్ఎఫ్ రంపచోడవరం నియోజకవర్గ అధ్యక్షుడు ముచ్చకర్ల శివ పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ నియామకాల కోసం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్య, ఉపాధి రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు, ఐటీ కంపెనీలను తీసుకువచ్చి భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణను అడ్డుకునేందుకు గతంలో కోర్టుల్లో పలు కేసులు వేసిన వైసీపీ నేతలు ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. స్పోర్ట్స్ కోటా కింద జరిగిన నియామకాలపై వస్తున్న ఆరోపణలు కూడా నిరాధారమని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మూడు శాతం రిజర్వేషన్ అమలు చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓర్చుకోలేక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇకపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, లేనిపక్షంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీలు నిరసన కార్యక్రమాలు చేపడతాయని ముచ్చకర్ల శివ హెచ్చరించారు.

# రోడ్ల విస్తరణలో ఆక్రమణలను తొలగిస్తాం

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మే 31:** కోట్లాది రూపాయలతో కడియం మండలంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనుల్లో అడ్డువచ్చిన ఆక్రమణలన్ని తొలగిస్థామని మినహాయింపు లేదని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. కడియం- వీరవరం రోడ్డు విస్తరణలో ఆక్రమణల తొలగింపుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆదివారం ఆయన ఆ ప్రదేశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా దోసాలమ్మ కాలనీ జంక్షన్‌లో ఉన్న ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని తాసిల్దార్ సునీల్ కుమార్ కు ఆదేశించారు. దోసాలమమ్మ కాలనీ వైపు, వీరవరం రోడ్డులో ఉన్న ఆక్రమణలను ఆయన పరిశీలించారు. రోడ్డు విస్తరించినప్పటికీ ఆక్రమణల వల్ల వాహనాలు కనిపించే పరిస్థితులు లేవని సిఫార్సులు, వత్తుళ్ళు పట్టించుకోవద్దని సూచించారు. రోడ్ల విస్తరణకు కావాల్సినన్ని నిధులు ఈ రెండేళ్ల కాలంలో సమకూర్చానని ఆక్రమణల వల్ల రోడ్లు వేసిన ఆశించిన ప్రయోజనం ఉండదన్నారు. దోసాలమ్మ కాలనీ నాలుగు రోడ్ల జంక్షన్ సంపూర్ణ మార్పులు జరగనున్నా యన్నారు. ఈ కాలనీని అనుకుని దాత ఇచ్చిన స్థలం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. మండలంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడానికి వీరవరంలో సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రయత్నిస్తున్న స్థలం దొరకని పరిస్థితి ఉందన్నారు. ఆక్రమణలు తొలగించి ఆ ప్రదేశంలో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మించి మండల వ్యాప్తంగా ప్రజలకు, రైతులకు మెరుగైన విద్యుత్తును అందిస్తామన్నారు. ఆక్రమణలకు తాను మొదటి నుంచి వ్యతిరేకినన్నారు. గతంలో ధవళేశ్వరం రోడ్డు ఆక్రమణలు తొలగించి విస్తరించిన తీరును వివరించారు. కొంతమంది కోసం ఆక్రమణలకు అవకాశం ఇస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఆక్రమణ లలో రాజీ పడే ప్రసక్తే లేదని అధికారులు మళ్లీ సర్వే చేసి తొలగింపు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. బుర్రిలంక ఆంజనేయ స్వామి విగ్రహం జాతీయ రహదారి నుంచి చిరంజీవి ఆఫీస్ మీదుగా సిమెంట్ రోడ్డు నిర్మించమన్నారు. ఆ రోడ్డు కొనసాగింపుగా కడియం వరకూ రోడ్డు నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు, రైతులు కోరడంతో పరిశీలించారు. త్వరలోనే ఈ రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఏ.ఎం.సీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, పాఠంశెట్టి రాంజీ, అల్లంపల్లి ప్రసాద్, వారా రాము, నూనె వెంకటేశ్వరరావు, కోమలి రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







- 150 మందికి వైద్య సేవలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 31:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడులో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు ఆయన వెల్లడించారు. డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ పావని ప్రియ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. శిబిరంలో 71 మందికి రక్త పరీక్షలు, 7 మందికి థైరాయిడ్ పరీక్షలు, ఒకరికి ఈసీజీ, 5 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించగా, 20 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అలాగే శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు మామిడి పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, వైద్య సేవల సమన్వయకర్త కానుమొను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గోదావరి డెల్టాకు ఖరీఫ్ సాగునీటి విడుదల





- బ్యారేజీ మరమ్మతులకు రూ.148 కోట్లు
- మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 31:** జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద ఆదివారం రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు సమక్షంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గోదావరి జలాలను కాలువలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నదని చెప్పారు.

రైతులు నాట్లు ముందుగానే వేసుకొని పంటలను రక్షించుకోవాలని సూచించారు. ముందస్తు నీటి విడుదల వల్ల పంట త్వరగా చేతికొచ్చి రైతులు నష్టాల నుంచి బయటపడతారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గోదావరి డెల్టాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు నిధులు కేటాయించలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతుల కోసం మరో రూ.13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు నెలల తరబడి చెల్లింపుల కోసం ఎదురుచూడాల్సి వచ్చేదన్నారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు, నీటి విడుదల ద్వారా కాకినాడ జిల్లా పరిధిలో 1,37,838 ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌లో 117 గేట్లను కొత్తవి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి విడుదలకు వార్షిక ప్రణాళిక రూపొందించిన ముఖ్యమంత్రి నిర్ణయాల ఫలితంగానే ధవళేశ్వరం నుంచి నీటి విడుదల జరుగు తోందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాల పరిరక్షణ కోసం పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో రూ.100 కోట్ల నిధుల కేటాయింపుకు హామీ లభించిందన్నారు. గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మూరలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి ఈస్టర్న్ డెల్టాకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. వెస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళీకృష్ణరాజు మాట్లాడుతూ, గోదావరి డెల్టా పరిధిలోని రైతులు నీటిని పొదుపుగా వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు చీఫ్ ఇంజనీర్ చినబాబు, ధవళేశ్వరం ఎస్ ఈ జి. శ్రీనివాస్ రావు, హెడ్ వర్క్స్ ఎస్ ఈ శ్రీనివాస్, ఈ ఈ రామ కృష్ణ, విజ్జేశ్వరం ఈ ఈ రమేష్ బాబు, రైతులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరస్తులు, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి



రౌడీ షీటర్లకు జిల్లా పోలీసులు కౌన్సెలింగ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 31:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మాట్లాడారు నేరాలకు దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో జీవించాలని, అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి, మత్తుపదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుం టామన్నారు. చెడు వ్యసనాలను మాని, మంచి నడవడికను అలవర్చుకోవాలని, సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, క్రైమ్ సస్పెక్ట్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతు న్నారని, వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గొడవలు, నేరాలలో పాల్గొన్నా వెంటనే లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఏవైనా చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సినీ,రాజకీయ రంగాలలో సూపర్ స్టార్ కృష్ణ సేవలు చిరస్మరణీయం : జయంతి వేడుకల్లో వక్తలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మే 31.** సినీ రాజకీయ రంగాలలో సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబుల యువసేన అధ్యక్షులు లింగంపల్లి గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లిగూడెంలో సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రూరల్ మండలం పడాల గ్రామంలో గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎగ్గిన నాగబాబు, జనసేన సీనియర్ నాయకులు అడబాల నారాయణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సూపర్ స్టార్ కృష్ణ సినీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహానటుడు అని కొనియాడారు. తెలుగు చలనచిత్ర రంగానికి ఆధునిక టెక్నాలజీని తీసుకువచ్చిన తొలి నటుడు సూపర్ స్టార్ కృష్ణ అన్నారు. నిర్మాతలకు అండగా ఉండేవారు అన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకోవడానికి ముందుండేవారని గుర్తు చేశారు. తండ్రి సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని కొనసాగిస్తూ నేడు సూపర్ స్టార్ మహేష్ బాబు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా గుండె వ్యాధితో బాధపడే చిన్నారులను ఆపరేషన్లు చేయించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంటు సభ్యుడిగా సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు అన్నారు. సామాన్య కార్యకర్తలను సైతం దగ్గరకు తీసుకుని ఎంతో ఆప్యాయంగా పేరు పెట్టి పలకరించే వారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాలలో సూపర్ స్టార్ కృష్ణతో కలిసి పని చేసిన రోజులను, అనుభవాలను మరిచిపోలేమని పేర్కొన్నారు. తమ అభిమాన నటుడు సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన లింగంపల్లి గాంధీ, తదితరులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ల అభిమాన సంఘం నాయకులు మల్లుల విజయ్ కుమార్, సువ్వాడ శ్రీరామ్, కే.సుబ్బారావు, గొర్ల దుర్గారావు, సీలి ఆశీర్వాదం, ఎం. వెంకటేశ్వరరావు, సీలి మురళి, ఏ. కోటేశ్వరరావు, వై. కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు ఆదర్శ ఘాట్‌గా మునికూడలి



- కాలుష్య రహిత గోదావరి పుష్కరాలే లక్ష్యం
- సీతానగరం మండలంలో 13 శాశ్వత ఘాట్ల ఏర్పాటు
- రూ. 100 కోట్లతో 6 జిల్లాల్లో 262 గ్రామాల్లో గోదావరి నది ప్రక్షాళన
- రూ.500 కోట్లతో రోడ్లు , మౌలిక వసతులు విస్తరణ
- మీడియా సమావేశంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 31**

రానున్న 2027 గోదావరి పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో సిద్ధమవుతుందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఆదివారం స్వగృహం లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటించి ప్రజా ప్రతినిధులతో, అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారన్నారు. గోదావరిలో కలుస్తున్న పరిశ్రమల వ్యర్థాలు, మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణ కు శాశ్వత చర్యలు చేపట్టాలని ఆదేశించారన్నారు. కాలుష్యం వల్ల మానవ, జంతు, జల జీవరాసులు నాశనమవు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పుష్కర స్నానాలకు రాజమహేంద్రవరం మాత్రమే కాకుండా గోదావరి పరివాహక ప్రాంతం ఆరు జిల్లాల్లో 262 పంచాయతీల్లో ఘట్లను అభివృద్ధి పరిచి పుణ్య స్నానాలు చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పుష్కరాల్లో భక్తులకు ఆరోగ్య, ట్రాఫిక్, వసతి, రవాణా వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నా మన్నారు. రానున్న పుష్కరాలకు ఆరు జిల్లాల్లో గోదావరి కాలుష్య నిర్మూలన రూ.100 కోట్ల పంచాయతీ శాఖ నిధులను మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నియోజక వర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో అధునాతన యంత్ర పరికరాలు సహాయంతో నది నుంచి వెలువడే చెత్త నుంచి విద్యుత్తు తయారీకి సిద్ధమవుతు ఉందన్నారు పుష్కరాలకు సంబంధించి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రూ.125 కోట్లు, సాస్కి నిధులు రూ.16 కోట్లు, పంచాయతీరాజ్ రూ. 300 కోట్ల పుష్కరాల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

**మునికూడలి గ్రామానికి పురాణ, ఆధ్యాత్మిక విశిష్టత...**

సీతానగరం మండలం మునికూడలి గ్రామానికి చారిత్రక, పురాణ, ఆధ్యాత్మిక విశిష్టత ఉందని ఎమ్మెల్యే వివరించారు. మునులు తపస్సు చేసుకోవడం తో మునికూడలి పేరు వచ్చిందని, పిఠాపురం మహారాజా సంస్థానం ప్రతిష్ఠించిన శివకేశవాలయాలు, వేణుగోపాల స్వామి ఆలయం, శివపార్వతుల ఆలయం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు నిచ్చాయన్నారు. ఈ విశిష్టతను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా మునికూడలి ఘాట్‌ను ఆదర్శ ఘాట్‌గా అభివృద్ధి చేయాలన్నారు.

గోదావరి పుష్కరాలకు నియోజకవర్గంలోని సీతానగరం మండలంలో మౌలిక సదు పాయాలతో 13 శాశ్వత ఘాట్లను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తదితర ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పుష్కరాలలో జనసైనికులు, వీర మహిళలు స్వచ్ఛంద సేవలు అందిస్తారన్నారు. వీరు భక్తులకు సహాయ, సహకారాలతో పాటు గోదావరి పరిశుభ్రతకు కృషి చేస్తారన్నారు. గోదావరి కాలుష్యం నివారణకు మరో 15 రోజుల్లో టాస్క్ ఫోర్సు పని ప్రారంభిస్తుందన్నారు. సీతానగరం మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని, ఇసుకను కొనవారే లేరన్నారు.

గోదావరి పుష్కరాలను కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాసు, వేగిశెట్టి రాజు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల భాస్కర్ రావు నీ అభినందించినగడ్డమణుగు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే-31;** తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా కంచర్ల భాస్కరరావు ఎన్నిక కావడం శుభపరిణామమని జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి, ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ స్పెషల్ ఇన్వైటి గడ్డ మణుగు రవి కుమార్ అన్నారు. ఆదివారం అశ్వారావు పేట శ్రీ శ్రీ ఫంక్షన్ హాలులో అశ్వారావు ఛాంబర్ అఫ్ కామర్స్ నూతన అధ్యక్షులుగా కంచర్ల భాస్కరరావు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రవి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచర్ల భాస్కరావు తనకు చిన్న నాటి మిత్రుడని అన్నారు. భాస్కరావు వివాద రహితుడని, మృదు స్వభావం గల ఆయన నాయకత్వంలో అశ్వారావు పేట ఛాంబర్ మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఇదే సందర్భంలో జీలుగుమిల్లి, అశ్వారావు పేట లు జంట పట్టణాలుగా రూపంతరం చెందేలా అందరూ కృషి చేయాలాన్నారు. నూతన ఛాంబర్ అఫ్ కామర్స్ కార్యవర్గానికి, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, నాయకులు శంకా ప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు పుల్లయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మద్ది సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, చాంబర్ గౌరవ అధ్యక్షులు సీమకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసిలు జూపల్లి రమణ రావు, అంకిత మల్లికార్జునరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోరుకొండ జంబుపట్నంలో దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా ర్యాలీ..






**భారీగా హాజరైన దళిత క్రైస్తవ నాయకులు..**

**కోరుకొండ, పెన్ పవర్, మే 31:** దళిత క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ దళిత క్రైస్తవులుకు ఎస్సీ హోదా కల్పించాలని అదేవిధంగా దళిత క్రైస్తవులపై జరుగుతున్న వివక్ష, మత విశ్వాసాలపై దాడులు, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ అంశాలపై దళిత నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కు, మత స్వేచ్ఛ స్ఫూర్తికి విరుద్ధంగా కొన్ని చట్టాలు, విధానాలు అమలవుతున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, దేశంలో ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు ఉన్నప్పటికీ, ఎస్సీ వర్గాలకు చెందిన క్రైస్తవులు మాత్రం కొన్ని హక్కులను కోల్పోయే పరిస్థితి నెలకొనడం విచారకరమన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన సమానత్వ సూత్రానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో దళితులు ఐక్యంగా ముందుకు రావాలని, విభేదాలను పక్కనపెట్టి హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఈ అంశంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో దళిత సంఘాలు, సామాజిక సంస్థలు, సమానత్వాన్ని కోరుకునే ప్రజలంతా కలిసి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ఉద్యమించాలని కోరారు.మత స్వేచ్ఛ రాజ్యాంగ హామీ అని, తమ నిరసనలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వానికి తెలియజేస్తామని నాయకులు స్పష్టం చేశారు. దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ,మత స్వేచ్ఛ సాధన కోసం పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు."జై భీమ్" నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## గోదావరి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మే 31;** 2027 జూన్ నెలలో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత పవిత్రంగా పర్యావరణహితంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభినందనీయమని అన్నారు. ఆదివారం బుర్రింకలపాడు క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నది పరిరక్షణకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పరివాహక ప్రాంతాల్లో రెండు రోజుల పాటు పర్యటించి నల్ల ఛానల్, ఆంధ్ర పేపర్ ప్రాంతాలను పరిశీలించి పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలను కాలుష్య పరిస్థితులను పరిశీలించారు అని తెలిపారు. కాలుష్య నివారణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయమని అన్నారు. గోదావరి నదిని పరిశుభ్రంగా ఉంచటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చు అని అన్నారు.

## ఆడారి సురేంద్రకు తోట వరుణ్ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, మే 22:** సీనియర్ జర్నలిస్టు, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యుడు ఆడారి సురేంద్రకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్ ఆదివారం పరామర్శించారు. ఆడారి సురేంద్ర ఇటీవల కాలంలో వెన్నుముక సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న తోట వరుణ్ సురేంద్ర నివాసానికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, సురేంద్ర ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట ఆడారి నానాజీ, కొడేల గంగాధర్,ఆడారి శివనాగు, బుద్ధ శివ తదితరులు ఉన్నారు.

## చిరంజీవి మున్సిపల్ చిల్డ్రన్ పార్కులో జారుడు బల్ల ప్రారంభోత్సవం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మే 31:** తాడేపల్లిగూడెం ఎఫ్ సి ఐ కాలనీ రోడ్ నెంబర్ మూడు లో గల చిరంజీవి మున్సిపల్ చిల్డ్రన్ పార్కు నందు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసిన జారుడుబల్లను నేడు ఆదివారం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. 2013-14 సంవత్సరాల కాలంలో అప్పటి శాసనసభ్యులు పైడికొండల మాణిక్యాలరావు, మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అప్పటి ఎంపీ ల్యాండ్స్ ఆధారంగా 25 లక్షల వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ పార్కు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గత కొద్ది కాలంగా దాని అభివృద్ధి కుంటిబడడం అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారుతున్న తరుణంలో స్థానిక కాలనీ పెద్దలు చొరవతో శాసనసభ్యులు బొలిసెట్టి శ్రీనివాస్ సూచన మేరకు ఈ అభివృద్ధి బాధ్యతను బోళ్ల రమేష్ కి అప్పగించారు. తక్షణం స్పందించి పార్కులో లైట్లు ఏర్పాటు చేశారు. జారుడుబల్ల నిర్వీర్యం కావడంతో బోళ్ళ రామకృష్ణ కుమారుడు బోళ్ళ శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో సుమారు లక్షల 50 వేల రూపాయలు వెచ్చించి శాశ్వత ప్రాతిపదికన సిమెంట్ తో తయారు చేసిన జారుడుబల్లను ఏర్పాటు చేశారు. నేడు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బోళ్ళ రమేష్ దంపతులు, క్రీస్తు శేషులు బోళ్ళ రామకృష్ణ సతీమణి బోళ్ళ శ్రీరామలక్ష్మి లు ప్రారంభోత్సవం చేశారు. బోళ్ళ ఫౌండేషన్ బోళ్ళ రమేష్, బోళ్ళ శ్రీనివాసులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పరమాత్మ, రంగారావు, నాగేశ్వరరావు, రాంబాబు, సత్యనారాయణ, వెంకటాచలం, సాంబశివరావు చలం, శ్రీనివాసు, సుధారాణి, రమాదేవి తదితరులు పాల్గొని బోళ్ళ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు.

## నగరంలో రూ. 5.93 కోట్లతో 'ఆర్ ప్లే' పర్యాటక కేంద్రం కు శ్రీకారం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం , పెన్ పవర్, మే 31:**

స్థానిక 1వ డివిజన్ సైక్లోన్ కాలనీ గెయిల్ కార్యాలయం వెనుక కార్పొరేషన్ స్థలంలో ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న 'ఆర్ ప్లే' ప్రాజెక్టుకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. తొలి దశలో రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ఆరు నెలల్లో పూర్తిచేస్తామని కాంట్రాక్ట సంస్థ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. నగర ప్రజలకు , చిన్నారులకు వినోదంతో పాటు పర్యాటక ఆకర్షణలను అందించాలని ఈ ప్రాజెక్టును రూపొందించామన్నారు. రూ.5.93 కోట్లతో మూడు దశల్లో అమలు చేయనున్న ఈ ప్రాజెక్టులో తొలి దశగా స్ప్లాష్ పూల్, ఆప్టికల్ ఇల్యూజన్ బ్లాక్, మిర్రర్ మేజ్, హాంటెడ్ హౌస్ వంటి నాలుగు ప్రత్యేక ఆకర్షణలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రాజమహేంద్రవరం పేరును ప్రతిబింబించేలా 'ఆర్ ప్లే'గా నామకరణం చేసిన ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో నగరానికి ప్రత్యేక టూరిజం హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గోదావరి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులతో అనుసంధానంగా రెండు బ్లాక్‌ల మధ్య ప్రత్యేక బ్రిడ్జిని నిర్మించే ప్రణాళిక ఉందన్నారు. వీఎల్‌పురంలో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రెండో దశ పనులకు జూన్ రెండో వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. రూ.11 కోట్లతో రెండో దశ, రూ.28 కోట్లతో తొలి దశ పనులు చేపట్టి మొత్తం రూ.40 కోట్ల వ్యయంతో అత్యాధునిక క్రీడా సముదాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్యక్రమంలో కడలి రామకృష్ణ, స్థానిక నాయకులు మామిడి శ్రీను, యేసు, సలాది ఆనంద్, ఉప్పు సుబ్రహ్మణ్యం, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# అక్రమ రాణాల వసూళ్లు

* హడలి పోతున్న వాహనదారులు



**వై రామవరం, పెన్ పవర్, మే 31:** రహదారి పొడవున అక్రమతాణా ల వసూళ్లతో వాహనదారులుహడలి పోతున్న సంఘటనలు ఇవి.

పండగ ఏదైనా గ్రామాల సరిహద్దులలో తాణా లు ఏర్పాటు చేసి వాహనాలను ఆపి చేసి చందాలు వసూలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. గతంలో రహదారి ప్రక్కన ఉన్న గ్రామాలకే ఇటువంటి సంప్రదాయం ఉండేదని, ప్రస్తుతం రహదారికి లోపల ఉన్న అన్ని గ్రామాల ప్రజలు చందాల వసూళ్ల కోసం రహదారి పొడవునా తాణాలు ఏర్పాటు చేసి చందాలు వసూలు చేస్తూ వాహనదారుల జేబులకు చిల్లులు పడేటట్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామ దేవత గంగాలమ్మ పండుగలు జరుగుతున్నాయని తెలిపారు. ఆది,సోమ, మంగళవారాలు వచ్చాయంటే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారని పలువురు వాపోతున్నారు. వై.రామవరం నుండి అడ్డతీగల వెళ్లాలంటే ఈ పై మూడు రోజులలో సుమారుగా 20 తాణాలు ఉంటున్నాయని వాహనదారులు తెలిపారు. ఒక్కొక్క దగ్గర పది రూపాయలు ఇచ్చిన ఒక వాహన దారునకు 200 రూపాయలు ఖర్చు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తాణా లను నిరోధించవలసిన ఆవశ్యకత సంబంధిత అధికారులపై ఉందని పలువురు కోరుతున్నారు.

## నేటి నుంచి సెమీ-మెకనైజ్డ్ రీచ్‌లు, పట్టా భూముల్లో ఇసుక తీత నిలిపివేత

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మే 31:**వర్షాకాలం స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక సరఫరా కొనసాగింపు

పర్యావరణ, అటవీ వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం జూన్ 1వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు వర్షాకాలం గా పరిగణించబడుతున్నందున, ఈ కాలంలో నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల కార్యకలాపాలు నిలిపివేయబడతాయని జిల్లా గనులు భూగర్భశాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు.

ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని సెమీ-మెకనైజ్డ్ రీచ్‌లు మరియు పట్టా భూముల్లో జరుగుతున్న ఇసుక తీత కార్యకలాపాలు 1 నుండి నిలిపివేయనున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇసుక కొరత తలెత్తకుండా జిల్లాలోని కొవ్వూరు, నిడదవోలు, పెరవలి, సీతానగరం, రాజమహేంద్రవరం, తాళ్ళపూడి మండలాల పరిధిలో 43 మాన్సూన్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 31-నాటికి సుమారు 14.57 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ చేసినట్లు వెల్లడించారు.

జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయం మేరకు మాన్సూన్ స్టాక్ పాయింట్లలో ఇసుక ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. సెమీ-మెకనైజ్డ్ రీచ్‌ల నుంచి సేకరించిన ఇసుకకు టన్నుకు రూ.160, పట్టా భూముల నుంచి సేకరించిన ఇసుకకు టన్నుకు రూ.214, డీ-సిల్టేషన్ ఇసుకకు టన్నుకు రూ.297 ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

జల వనరుల శాఖ గోదావరి నదికి రెండవ వరద హెచ్చరిక జారీ చేసే వరకు ప్రస్తుతం కొనసాగుతున్న డీ-సిల్టేషన్ రీచ్‌లలో ఇసుక కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

అక్రమ ఇసుక రవాణా, అధిక ధరలకు విక్రయాలు, ఉచిత ఇసుక విధానంలో దుర్వినియోగాలను అరికట్టేం దుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, రవాణా, గనుల శాఖల సమన్వయంతో రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్లలో జిల్లా మరియు డివిజన్ స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయని పేర్కొన్నారు.

ఎవరైనా నిర్ణయించిన ధరల కంటే అధికంగా ఇసుక విక్రయించినట్లు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇసుకకు సంబంధించిన ఫిర్యాదుల కోసం జిల్లా గనులు మరియు భూగర్భశాఖ కార్యాలయం టోల్ ఫ్రీ నంబర్ 1800-425-6023 ను సంప్రదించాలని జిల్లా గనులు మరియు భూగర్భశాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి సూచించారు.

## నేడే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**వై రామవరం, పెన్ పవర్, మే 31:** వై. రామవరం మండలంలో 1809 ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ కే బాపన్న దొర తెలిపారు.

మండలంలో ఉన్న సామాజిక పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులందరూ సోమవారం అందుబాటులో ఉండాలని, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. వై రామవరం మండలంలో 1809 పింఛన్లకు 73 లక్షల 25 వేల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.గుర్తేడు మండలంలో 1341 సామాజిక పింఛన్లు కు సంబంధించి 54 లక్షల 78 వేల ఐదువందల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## జూన్ 2న గోవిందగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పరకామణి సేవ



**గంగవరం, రంపచోడవరం పెన్ పవర్, మే 31:** తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఐ.పోలవరం సమీపంలోని గోవిందగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం (పరకామణి సేవ) జూన్ 2వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది.ఈ మేరకు ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అంచూరి శిరీష ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వామివారి హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించే ఈ పవిత్రమైన పరకామణి సేవలో పాల్గొని శ్రీ వెంకటేశ్వరస్వామి కైంకర్య భాగ్యాన్ని పొందాలని భక్తులకు పిలుపునిచ్చారు.

పరకామణి సేవలో పాల్గొనే భక్తులు ఆలయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పురుష భక్తులు సంప్రదాయ దుస్తులైన పంచె, బనియన్ ధరించి రావాలని, బంగారం, వెండి తదితర విలువైన ఆభరణాలు ధరించి రాకూడదని స్పష్టం చేశారు.అలాగే సేవా కార్యక్రమం నిర్ణీత సమయానికి ప్రారంభమయ్యే నేపథ్యంలో భక్తులు కొంత ముందుగానే ఆలయానికి చేరుకొని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని కోరారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గ్రీన్ వాక్‌ను ప్రారంభించిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం పెన్ పవర్, మే 31:**గోదావరి నదిని కాలుష్యం బారిన పడకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' 'నా ఘాట్ -- నా బాధ్యత' సంయుక్త కార్యాచరణలో భాగంగా ఆదివారం పుష్కర ఘాట్ నుంచి రివర్ ఫ్రంట్ వరకు చేపట్టిన 'గ్రీన్ వాక్'ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం - గోదావరిని కాపాడుకుందాం' అంటూ నినాదాలు చేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. చారిత్రాత్మక నగరాన్ని ప్లాస్టిక్ బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ప్లాస్టిక్, వ్యర్థాలు వేయడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. గోదావరిలో షాంపు కవర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు కలవడం వల్ల నదీ జలాలు తీవ్రంగా కలుషితమవుతున్నాయన్నారు. నదీ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని దుకాణదారులకు సూచించారు.ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ రాజమహేంద్రవరాన్ని సాధించగలమన్నారు.

నగర , ఘాట్ల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యతగా సహకరిస్తూ.. స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సంతోషకరమని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన స్వచ్ఛ నగరాన్ని సాధించగలమని పేర్కొన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కార్యక్రమాన్ని నాలుగు వారాల పాటు నిరంతరాయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని కమిషనర్ అన్నారు. రెండవ వారం మురుగు కాలువలలో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాన్ని తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' డ్రైవ్ ద్వారా నగరంలోని అన్ని వీధులను సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా, స్వచ్ఛంద సంస్థలు నగర ప్రజల భాగస్వామ్యంతోనే ఇది విజయవంతం అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ ఎ.వినూత్న, ప్రజారోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొగాకుకు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం

ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పిలుపు



**కాకినాడ,మే 31 పెన్ పవర్:** పొగాకు వినియోగం అనేక ప్రాణాంతక వ్యాధులకు, ముఖ్యంగా క్యాన్సర్‌కు ప్రధాన కారణమని ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ హెచ్చరించారు. ధూమపానాన్ని అలవాటుగా కాకుండా ప్రాణాలకు ముప్పుగా గుర్తించి వెంటనే మానేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రాణాంతక ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడమేనని తెలిపారు. ఈ ఏడాది థీమ్ "ఆకర్షణను బట్టబయలు చేయడం -- నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం" అని వివరించారు.

### సరదాగా మొదలై ప్రాణాంతక వ్యసనంగా మారుతుంది

యుక్తవయస్సులో సరదాగా ప్రారంభమయ్యే పొగాకు వినియోగం క్రమంగా వదిలించుకోలేని వ్యసనంగా మారి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుందని ఆయన చెప్పారు. పొగాకులో ఉండే నికోటిన్‌తో పాటు ఇతర హానికర రసాయనాలు శ్వాసకోశ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని వివరించారు.

### క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

మానని నోటి పుండ్లు, తగ్గని దగ్గు, కఫంలో రక్తం, కారణం లేకుండా బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది, మెడలో వాపు వంటి లక్షణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఇవి క్యాన్సర్‌కు సంకేతాలు కావచ్చని, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స ప్రాణాలను కాపాడగలవని చెప్పారు.

### పొగాకు నియంత్రణ సామాజిక ఉద్యమంగా మారాలి

పొగాకు మానేయడాన్ని కేవలం వ్యక్తిగత జీవనశైలి మార్పుగా కాకుండా క్యాన్సర్ నివారణలో కీలక భాగంగా పరిగణించాలని డాక్టర్ అడ్డాల పేర్కొన్నారు.కుటుంబాలు, వైద్యులు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు కలిసి పొగాకు నియంత్రణపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్యాకెట్లపై హెచ్చరికలకే పరిమితం కాకుండా సమాజ స్థాయిలో విస్తృత చర్చ జరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు పొగాకు వ్యసన నిర్మూలనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## పెద్ద గార్లపాడు -గొరగుమ్మి అటవీ ప్రాంతానికి చేరిన పెద్దపులి

బంధించేందుకు నాలుగు రాపిడ్ యాక్షన్ బృందాలు, ఐదు హనుమాన్ టీమ్‌లు సిద్ధం

తృటిలో తప్పించుకున్న పెద్దపులి







**గంగవరం, పెన్ పవర్ మే 31:** గంగవరం పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులి ఆదివారం సాయంత్రానికి పెద్ద గార్లపాడు గొరగుమ్మి అటవీ ప్రాంతానికి చేరినట్లు అడ్డతీగల సబ్ డివిజనల్ అటవీ అధికారి (ఎస్‌డీఎఫ్ఓ) జె. వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. పెద్దపులిని సురక్షితంగా బంధించేందుకు అటవీ శాఖ అన్ని విధాలా సన్నద్ధమైందని పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ, పెద్దపులి ఆర్డిపురం ప్రాంతం నుంచి వేములోవ మీదుగా గొరగుమ్మి, పెద్ద గార్లపాడు అటవీ ప్రాంతానికి చేరుకున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం అటవీ శాఖ అధికారులు పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.పెద్దపులిని బంధించేందుకు తిరుపతి, విశాఖపట్నం, శ్రీశైలం, రాజమహేంద్రవరం ప్రాంతాల నుంచి నాలుగు రాపిడ్ యాక్షన్ బృందాలను రంగంలోకి దింపినట్లు వెల్లడించారు. అదనంగా ఐదు హనుమాన్ ప్రత్యేక బృందాలు కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.గొరగుమ్మి సమీప అటవీ ప్రాంతంలో పులి సంచారం కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు డ్రోన్లు, ట్రాకింగ్ పరికరాలు, ప్రత్యేక సిబ్బందితో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. పులి కదలికలను బట్టి అనువైన అవకాశం లభిస్తే ఈ రోజే బంధించే అవకాశం ఉందని ఎస్‌డీఎఫ్ఓ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా పెద్దపులిని పట్టుకునేందుకు ప్రయత్నించగా తృటిలో తప్పించుకున్నట్లు సమాచారం దీంతో ఆదివారం ఆపరేషన్ నిలిచిపోయినట్లు సమాచారం .ఇదిలా ఉండగా, అటవీ శాఖ అధికారులు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లరాదని సూచించారు. పులి కనిపించిన వెంటనే అటవీ శాఖ లేదా స్థానిక అధికారులకు సమాచారం అందించాలని కోరారు.పులిని సురక్షితంగా బంధించి సురక్షిత అటవీ ప్రాంతంలోకి తరలించేందుకు అటవీ శాఖ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ఫైనల్‌లో కోహ్లీ షో.. గుజరాత్‌ను చిత్తు చేసి వరుసగా రెండోసారి కప్పు కొట్టిన ఆర్సీబీ



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ 2026 గ్రాండ్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్ పై గెలిచి, వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక గెలుపుతో ఐపీఎల్ చరిత్రలో బ్యాక్-టు-బ్యాక్ టైటిల్స్ కొట్టిన చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ వంటి దిగ్గజ జట్ల సరసన ఆర్సీబీ సగర్వంగా నిలిచింది. టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ తీసుకున్న ఆర్సీబీ.. గుజరాత్‌ను నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 పరుగులకే కట్టడి చేసింది. ఆ తర్వాత 156 పరుగుల టార్గెట్‌ను కింగ్ కోహ్లీ వన్-మెన్ షోతో చెలరేగిపోయాడు.

**పవర్‌ప్లే ఆర్సీబీ దండయాత్ర:**

ఈజీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆర్సీబీకి ఓపెనర్లు వెంకటేశ్ అయ్యర్, విరాట్ కోహ్లీ పవర్‌ప్లేలో నెక్స్ట్ లెవెల్ స్టార్ట్ ఇచ్చారు. గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడుతూ వీరిద్దరి మధ్య 62 పరుగుల ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్‌తో మ్యాచ్‌ను వన్-సైడ్ చేశారు. అయితే ఈ ప్రమాదకరమైన జోడీని గుజరాత్ స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ దెబ్బకొట్టాడు. కేవలం 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 పరుగులు చేసి ఊపుమీదున్న వెంకటేశ్ అయ్యర్‌ను సిరాజ్ అవుట్ చేశాడు. సిరాజ్ వేసిన అద్భుతమైన బంతికి కగిసో రబాడకు క్యాచ్ ఇచ్చి అయ్యర్ పెవిలియన్ చేరాడు.

**ఆర్సీబీకి బ్రేకులు వేసిన రషీద్ ఖాన్:**

వెంకటేశ్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ ఘోరంగా నిరాశపరిచాడు. కేవలం 1 రన్ మాత్రమే చేసి కగిసో రబాడ బౌలింగ్‌లో అర్షద్ ఖాన్‌కు క్యాచ్ ఇచ్చి చేతులెత్తేశాడు. ఈ దశలో వచ్చిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ వచ్చి రావడంతోనే ఒక ఫోర్, సిక్స్ బాది ఫుల్ జోష్ చూపించినా.. ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. గుజరాత్ స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ బౌలింగ్‌లో పటిదార్ అవుట్ అయ్యాడు. అదే ఓవర్లో నాలుగో బంతికి కృనాల్ పాండ్యాను కూడా రషీద్ ఖాన్ ఎల్బీడబ్ల్యూ (గాదీఔ) చేయడంతో ఆర్సీబీ 91 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కాస్త ఇబ్బందుల్లో పడింది.

**కోహ్లీ విధ్వంసం:**

4 వికెట్స్ పడ్డాక మ్యాచ్‌ను మళ్లీ ఆర్సీబీ వైపు తిప్పే బాధ్యతను టిమ్ డేవిడ్ చెలరేగిపోయాడు. బౌండరీలతో గుజరాత్ టైటాన్స్ బౌలర్లపై విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరిగెత్తించాడు. అయితే భారీ షాట్ కొట్టే క్రమంలో అర్షద్ ఖాన్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ జోస్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి డేవిడ్ డగౌట్‌కు చేరుకున్నాడు. కానీ మరో ఎండ్‌లో మొండిగా నిలబడ్డ

ఆర్సీబీ రన్ మెషీన్ విరాట్ కోహ్లీ అసలైన క్లాస్ చూపించాడు. గుజరాత్ బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ తన ఐపీఎల్ కెరీర్‌లోనే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులతో 75 పరుగులతో నాటౌట్) బాదాడు. కోహ్లీ అజేయ ఇన్నింగ్స్‌తో ఆర్సీబీకి తిరుగులేని విజయాన్ని అందించాడు. నిన్న మొన్నటి వరకు ఈ సాల కప్ నమ్దే అన్న ఆర్సీబీ ఫ్యాన్స్.. ఇప్పుడు ఈ సాల కూడా కప్ నమ్మూ అంటూ సంబరాలు చేసుకుంటున్నారు.

# అతనో స్పెషల్ ట్యాలెంట్.. లైన్ అండ్ లెంగ్త్ పసిగట్టడంలో దిట్ట: వైభవ్ బ్యాటింగ్‌కు సచిన్ ఫిదా!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్ ఒక అసాధారణమైన, ప్రత్యేకమైన ప్రతిభావంతుడని కొనియాడాడు. బంతి లైన్ అండ్ లెంగ్త్‌ను ముందుగానే పసిగట్టి, మైదానంలో నచ్చిన చోటికి తరలించే అతని నైపుణ్యానికి తాను ముగ్ధుడనయ్యానని సచిన్ పేర్కొన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్ సూర్యవంశీ, 237.31 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 776 పరుగులు సాధించి సంచలనం సృష్టించాడు. ఈ క్రమంలో 72 సిక్సులు బాది, ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సులు (59) కొట్టిన క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టాడు.

ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సచిన్ మాట్లాడుతూ.. "అందరూ వైభవ్ సూర్యవంశీ గురించే మాట్లాడుకుంటున్నారు. నేను అతని బ్యాటింగ్ చూశాను. అది అద్భుతంగా ఉంది. అతను నిజంగా చాలా ప్రత్యేకమైన ఆటగాడు. కేవలం బంతిని బలంగా బాదడమే కాదు, అతని మణికట్టును ఉపయోగించే తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. గ్రౌండ్‌లో అన్ని వైపులా ఆడాలంటే మంచి రిస్ట్ వర్క్ అవసరం. అతను బంతిని గుడ్డిగా బాదడం లేదు. మిగతా వారికంటే ముందుగా లైన్ అండ్ లెంగ్త్‌ను గ్రహించి, అలవోకగా బౌండరీ లైన్ దాటిస్తున్నాడు" అని వివరించాడు.

**యువ ఆటగాడికి సచిన్ కీలక సలహా**

ఈ సందర్భంగా యువ ఆటగాడికి సచిన్ ఒక ముఖ్యమైన సలహా కూడా ఇచ్చాడు. "నేను అతనికి చెప్పేది ఒకటే, నువ్వు నువ్వుగానే ఉండు. కెరీర్‌లో ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. సమస్యలు అనేవి కెరీర్ చివరి రోజు వరకు, ఆఖరి బంతి ఎదుర్కొనే వరకు ఉంటాయి. బౌలర్ ప్రతి బంతికీ ఒక ప్రశ్న సంధిస్తాడు, దానికి నువ్వు ఎలాంటి పరిష్కారాలు కనుక్కుంటావనేదే ముఖ్యం. అతను చాలా ఆత్మవిశ్వాసంతో కనబడుతున్నాడు. అతని సహజమైన ఆటతీరును మార్చాలనుకోవడం లేదు" అని అన్నాడు. భవిష్యత్తులో వైభవ్ భారత టెస్ట్ జట్టుకు ఆడాలని తాను కోరుకుంటున్నట్లు సచిన్ తెలిపాడు. అయితే, ఈ యువ ప్రతిభపై అభిమానులు, నిపుణులు ఎలాంటి అంచనాల ఒత్తిడి పెట్టవద్దని విజ్ఞప్తి చేశాడు. అతని ఆటను ప్రోత్సహించి, ఆస్వాదించాలని, సెలక్షన్ బాధ్యతలను సెలక్టర్లకే వదిలేయాలని సూచించాడు. వైభవ్ గురించి సచిన్ మాట్లాడటం ఇది మొదటిసారి కాదు. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ 97 పరుగుల వద్ద అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పుడు కూడా సచిన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రశంసించాడు. "వైభవ్ బ్యాట్ స్వింగ్ అద్భుతంగా ఉంది. ముఖ్యంగా కాళ్ల మీదకు వచ్చే బంతుల కోసం ఫ్రంట్ ఫుట్‌ను తెలివిగా క్లియర్ చేసుకుని, స్వేచ్ఛగా సిక్సులు కొట్టే తీరు అమోఘం" అని పోస్ట్ చేశాడు.

# ఫైనల్ కూడా మామూలు గేమే.. గతేడాది జ్ఞాపకాలే మా బలం: ఆర్సీబీ కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 ఫైనల్ సమరానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే టైటిల్ పోరును ఒక 'మామూలు గేమ్'గానే పరిగణిస్తున్నామని, ఎలాంటి ఒత్తిడికి లోనవడం లేదని స్పష్టం చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న తమ జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని తెలిపాడు. ఈ సీజన్‌లో ఆర్సీబీ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. లీగ్ దశలో టేబుల్ టాపర్‌గా నిలిచి, క్వాలిఫయర్ 1లో గుజరాత్ టైటాన్స్‌పై 92 పరుగుల భారీ తేడాతో గెలిచి నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఫైనల్ నేపథ్యంలో ఆర్సీబీ విడుదల చేసిన ఓ వీడియోలో పాటిదార్ మాట్లాడాడు. "వరుసగా రెండోసారి ఫైనల్ ఆడుతుండటం, అదీ గతేడాది కప్ గెలిచిన ఇదే మైదానంలో కావడం చాలా సంతోషంగా ఉంది. గతేడాదికి సంబంధించిన ఎన్నో మధుర జ్ఞాపకాలు ఇక్కడ ఉన్నాయి. ఇది ఫైనల్, పెద్ద వేదిక అని తెలుసు. కానీ నా వరకు ఇదొక సాధారణ మ్యాచ్ మాత్రమే" అని అన్నాడు. భారీ అంచనాలున్న మ్యాచ్‌ను కూడా సాధారణ మ్యాచ్‌లాగే తీసుకోవడం తనకు అలవాటని పాటిదార్ వివరించాడు. "నేను ఎప్పుడూ వర్తమానంలో ఉండటానికే ప్రయత్నిస్తాను. ఇది ఫైనల్ కదా, ఏం జరగబోతోంది, ఫలితం ఎలా ఉంటుంది అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించను. ఫలితంతో సంబంధం లేకుండా ప్రశాంతంగా ఉండాలనుకుంటున్నాను" అని తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జట్టుగా ఆడిన తీరు గర్వంగా ఉందని, ప్రతీ ఒక్కరూ జట్టు కోసం తమ వంతు కృషి చేశారని కొనియాడాడు.

కోచ్ ఆండీ ఫ్లవర్ కూడా కెప్టెన్ మాటలతో ఏకీభవించాడు. "వరుసగా ఫైనల్స్‌కు చేరడం గొప్ప విషయం. ఇక్కడికి చేరుకోవడానికి కుర్రాళ్లు చాలా కష్టపడ్డారు. ఈ లీగ్‌లో టేబుల్ టాపర్‌గా నిలవడానికి ఎంతో ధైర్యం కావాలి. అయితే, ఇంకా చేయాల్సింది మిగిలే ఉంది" అని అన్నాడు. ఒత్తిడి పెరిగినప్పుడు విషయాలను సింపుల్‌గా ఆలోచించడం మంచిదని, ఫైనల్‌లో ఆటగాళ్లు అదే వ్యూహంతో బరిలోకి దిగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు.

మరి కొన్ని గంటల్లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే ఫైనల్‌లో గెలిచి, వరుసగా రెండోసారి టైటిల్ సాధించి, ఐపీఎల్ చరిత్రలో ఈ ఘనత సాధించిన మూడో జట్టుగా నిలవాలని ఆర్సీబీ పట్టుదలగా ఉంది.

# పారడైజ్ కి పాన్-ఇండియా రేసులో భారీ పోటీ!

నేచురల్ స్టార్ నానికి ఇంకా సరైన పాన్ ఇండియా హిట్ పడలేదు. -దసరా-తో ఓ అటెంప్ట్ చేసాడు గానీ అది రీజనల్ గానే కనెక్ట్ అయింది. పాన్ ఇండియాలో అనుకున్నంత గొప్ప ఫలితాలు సాధించలేదు. కానీ -దసరా- విజయం మాత్రం నాని కెరీర్ లో ఓ మైలు రాయి అనే చెప్పాలి. అదే కాన్ఫిడెన్స్ తో మరోసారి శ్రీకాంత్ ఓదెలతో పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరి కాంబినేషన్ లో -ది ప్యారడైజ్- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నాని కెరీర్‌లోనే అత్యధికంగా 150 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోన్న చిత్రమిది. ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి. ఈ ఈ హై-వోల్టేజ్ చిత్రంతో నాని పాన్-ఇండియా స్థాయిలో తన మార్కెట్ పరిధిని మరింత విస్తరించుకోవాలని పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. అన్ని పనులు పూర్తి చేసుకుని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో మొదటి రోజే ఏకంగా 100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించడమే టార్గెట్ గా చిత్ర బృందం ప్రమోషన్స్, థియేట్రికల్ ప్లానింగ్‌ను సిద్ధం చేస్తోంది. మీడియం రేంజ్ హీరో స్థాయి నుండి గ్లోబల్ లీగ్‌లోకి అడుగుపెడుతున్న నానికి 100 కోట్ల ఓపెనింగ్స్ టార్గెట్ అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా చెప్పొచ్చు. అయితే ఈ కలల రికార్డును అందుకోవడం అంత సులువు కాదని ఇండస్ట్రీ సమీకరణాలు చెప్తున్నాయి. -పారడైజ్- విడుదలకు సరిగ్గా వారం రోజుల ముందు అంటే ఆగస్టు 14న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య



నటించిన క్రేజీ మూవీ -విశ్వనాథ్ అండ్ సన్స్- థియేటర్లలోకి రానుంది. వారం రోజుల గ్యాప్ ఉన్నప్పటికీ ఇప్పటికే -కరుపు- చిత్రంతో 250 కోట్ల క్లబ్‌లో చేరిన సూర్య బాక్సాఫీస్ రేంజ్ తమిళనాడుతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఉంటుంది. ఆగస్టు 21 నాటికి కూడా తమిళ మార్కెట్లో సూర్య సినిమా హోల్డ్ బలంగా ఉండే అవకాశం ఉండటంతో నాని చిత్రానికి అక్కడ థియేటర్ల కేటాయింపు - ఓపెనింగ్స్ పరంగా గట్టి పోటీ తప్పేలా లేదు. తమిళనాడు మాత్రమే కాదు. మాలీవుడ్ మార్కెట్లో కూడా -పారడైజ్- చిత్రానికి పెను సవాల్ తప్పడం లేదు. ఈ సినిమా విడుదలకు సరిగ్గా ఒక్క రోజు ముందు అంటే ఆగస్టు 20న మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. దుల్కర్ సల్మాన్ మోస్ట్ అవేటెడ్ మూవీ -ఐయామ్ గేమ్-, పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న-ఖలీఫా- చిత్రాలు ఒకే రోజు విడుదలవుతుండటంతో కేరళ బాక్సాఫీస్ వద్ద ఉత్కంఠ నెలకొంది. ఈ రెండు భారీ మలయాళ చిత్రాల పోటీ కారణంగా కేరళ వ్యాప్తంగా ఉన్న ప్రధాన థియేటర్లు, మల్టీప్లెక్స్ స్క్రీన్స్ అన్నీ స్థానిక సినిమాలకే దక్కే అవకాశం ఉంది. దీంతో ఆగస్టు 21న రిలీజ్ అయ్యే -పారడైజ్- చిత్రానికి మలయాళ మార్కెట్లో ఆశించిన స్థాయిలో థియేటర్లు దొరకడం కష్టమే. అదే జరిగితే ఓపెనింగ్ డే కలెక్షన్లపై కూడా తీవ్ర ప్రభావం తప్పదు. పాన్-ఇండియా స్థాయిలో 100 కోట్లు మొదటి రోజు సాధించాలంటే సౌత్ లోని అన్ని భాషల నుండి భారీ కాంట్రిబ్యూషన్ అవసరం. కానీ సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తోంది.



**కృతి శెట్టి యొక్క అప్రయత్నమైన ఆకర్షణ వైరల్ టెర్రస్ ఫోటోలో మెరిసింది**



**సాక్షి మాలిక్ డ్రీమ్‌లాక్ ఎత్నిక్ లుక్‌లో స్టన్ చేసింది**

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965